# 6.04 డాక్టర్ లూక గారు చిగుళ్ల వ్యాధి గురించి ఏమి చెబుతున్నారు?

చిగుళ వ్యాధి అనేది పంటికి సహాయపడే చిగుల్లను, ఎముకలను నిశ్శబ్దంగా నాశనం చేసే వ్యాది. నిశ్శబ్ధం అని ఎందుకనగా పంటిని నయంచేయడానికి వీలులేనంతగా చెడగొట్టేంత వరకు సాదారణంగా నొప్పి అనిపించదు. ఇది భయంకరమైన వ్యాది, చక్కెర వ్యాది లేదా గుండె జబ్బు వలె నయంచేయలేని వ్యాది కాని నియంత్రించవచ్చు. దేహము చికాకుగా ఉండడం వలన ఇటువంటి భయంకరమైన వ్యాధులు సంక్రమిస్తాయి. చిగుల్లలో ఉన్న క్రిములను అంతంచేయడానికి శరీరం ప్రయత్నిస్తు ఉంటుంది. ఈ ప్రక్రియలో చిగుల్లు, పంటి చుట్టు ఉన్న దవడ ఎముకలు బలహీనపడిపోతాయి.

ఒక వ్యక్తికి ఈ సమస్య వచ్చినప్పుడు సరియైన సమయంలో ఎలా కాపాడుకున్నాడో చూద్దాం. ఆ వ్యక్తి పేరు మార్కు, తన ముందు బాగాన ఉన్న క్రింది పన్ను పలుసార్లు నల్లబడుతూ ఉండేది. తను ఆ విషయాన్ని పట్టించుకోలేదు, ఎందుకంటే తన స్నేహితులు తోటి పనివారు నువ్వు ఎప్పుడు టీలు, సిగరెట్లు ఎక్కువగా త్రాగుతావ్ కాబట్టే బహుశా అలా వచ్చిఉండవచ్చు అంటుండేవారు.

ఒక రోజు తన 6 సం|| కూతురు తన దగ్గరకు వెల్లడానికి ఇష్టపడలేదు, ఎందుకు రావడంలేదని తను అడిగాడు నాన్న గారు మీ నోరు దుర్వసన వస్తుంది అందువలన నాకు భయంవేస్తుంది అని చెప్పింది. మార్కుకు తన కూమార్తంటే ఎక్కువ ప్రేమ అందువలన చాలా బాదపడ్డాడు. అతను తన భార్యతో ఈ విషయం చెప్పినప్పుడు అవునండి చాలా రోజులనుంచి దుర్వాసన వస్తుంది అని తన భార్య కూడా చెప్పింది.

కాబట్టి మార్క షాపుకి వెల్లి నోరు శుభ్రం చేసుకొనే మందులు కొన్ని తెచ్చుకొన్నాడు, అయినప్పటికి అవి కొంత సమయం మాత్రమే పనిచేసేవి. అతను తన నోటిలోని చెడు రుచిని, మరియు చెడు వాసనను వదిలించుకోలేకపోయాడు. అతను ఇంటి వద్ద, పని వద్ద దీని గురించి మనస్తాపం చెంది, అసలు ఇది ఎలా వచ్చింది అని అలోచించడం మొదలు పెట్టాడు.

తరవాత ఒక రోజు మార్కు ఆహారం తింటుండగా గట్టిగా తగిలినట్టనిపించింది. ముందు ప్రక్కన క్రింది బాగాన ఉన్న రెండు పల్ల సందున కొంచెం విరిగినట్టు, కోపుగా ఉన్నటనిపించింది. తన ముందుపల్లు కూడా వదులుగా ఉన్నట్టనిపించింది.

అప్పుడు తను ఎక్కువగా భయపడటం మొదలుపెట్టాడు నా పన్ను విరిగిందేమో అనుకొని భయపడ్డాడు.

బైబిలు చెబుతుంది దేవుని ప్రజలుకు ప్రతికూల పరిస్తితులు ఏర్పడినా భయంతో బ్రతకాల్సిన అవసరం లేదు అని. జాషువ పుస్తకంలో "భయపడవద్దు, నిరుత్సాహపడవద్దు ఎందుకనగా నీవెక్కడికి వెల్లినా ప్రభువైన దేవుడు నీతో ఉంటాడు. (జాషువా 1:9).

మార్కు ఆత్మీయంగా నమ్మకంలేని వ్యక్తి, తన మీద తప్ప ఎవ్వరి మీద ఆదార పడని వ్యక్తి, అయిప్పటికి శక్తి లేని వ్యక్తి. ఇది తనకు ఒత్తిడిని, కోపాన్ని, భయాన్ని కలిగించింది.

కొన్ని రోజుల తరువాత తను పట్టణంలో నడిచి వెల్తూ ఉండగా "క్రొత్తగా దంత సమస్యల ద్వార బాద పడుచున్న వారికి ఉచిత పరిక్ష మరియు వైదంృ" అని వ్రాసి ఉన్న చిన్న ఆఫీసును చూచాడు.

దంత వైద్యుని సంప్రదించాలని తను మునుపెన్నడు అనుకోలేదు, కాని ఇప్పుడు మాత్రం తప్పలేదు. ఆ ఆఫీసులోనికి వెల్లి నేను ఉచితంగా పరీక్ష చేయించుకోవచ్చా అని అడిగాడు.

తనను డాక్టర్. పిలిప్పు గారికి పరిచయం చేసుకున్నాడు. మార్క డాక్టర్ గారితో తన ముందు పన్ను విరిగి ఊడినట్టు అనిపించింది, దాని వలన నోరు చెడు వాసన మరియు చెడు రుచిగా ఉందని డాక్టర్ గారితో చెప్పాడు. డా.పిలిప్పు గారు ఎక్సురే తీసి ఒక పరికరంతో తన చిగుల్లను తాకి చూశాడు. దంత వైద్యుడు జాగ్రత్తగా చూసినప్పటికి మార్కుచిగుల్లు కొంత నొప్పనిపించి, కొంత రక్తం కారింది.

మార్కు గారు మీకు చిగుల్ల వ్యాది ఉంది అని చెప్పాడు. నేను నీకొకటి చూపిస్తాను అని చెప్పాడు. నీ పల్లు పగలడంలేదు కాని పల్లలో ఏదోకొంత పదార్ధం లాంటిది ఉంది అని చెప్పాడు. దాని పేరు టార్టర్, అది చిగుల్ల వ్యాది రావడానికి ఒక కారణం. దానిని కొంచెం తీసేస్తాను ఎందుకంటే నీవు ఆహారం తినేటప్పుడు అడ్డం పడినట్టు అనిపించేది అదే.

మార్క ముందు క్రింది పల్లలోని టార్టర్ ని తొలగించడానికి డాక్టర్ గారు ఒక చిన్న పరికరం ఉపయోగించి తీశాడు. అది మురికి ముక్కలా ఉంది, అది తీసిన ప్రదేశంలో కొంత కాళీ ఉన్నట్లు మార్క గమనించాడు.

మరొక విషయం ఏంటంటే నీవు సరైన సమయంలో వచ్చావు, లేనట్లైతే బహుశా తగ్గేది కాదేమో. నీకు నీవుగా వచ్చావని నేననుకోవడంలేదు, కాని దేవుడు నీకు సహాయం చేస్తున్నట్లుంది అని డాక్టర్ గారు అన్నారు.

అతను మార్క కి బైబిలు గ్రంధములోని ఈ వచన బాగాన్ని చూపించాడు "నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాల మందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకర మైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు." (యిర్మీయా 29:11 )

మార్కకి ఇన్ని వారాలకు గాను ఆరోజు మొదటి సారి మంచిగా అనిపించింది. మరో రెండు వారాలు రావాల్సిన అవసరం ఉంది అని డా.పిలిప్పుగారు మార్కతో అన్నారు.
ఈ వ్యాది పెద్దలలో సుమారు 25-35 % మందికి వివిధ దశల్లో ఉంటుంది. మార్కు వలే పొగ త్రాగే అలవాటు ఉంటే వ్యాది ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పొగ త్రాగే అలవాటు ఉన్న వారికి వైదర్య చెయ్యడం చాలా కష్టం. మీరు పొగ త్రాగడం మానాలి అని మార్కగారిని డా.పిలప్పు గారు హెచ్చరించారు, పొగ త్రాగే అలవాటు మానడానికి శక్తినివ్వమని దేవునికి ప్రార్ధన చేయమని చెప్పాడు.
చిగుల్ల వ్యాధి రావడానికి ఇతర కారణాలు చక్కెర వ్యాది, మరియు పారంపర్యంగా చిగుళ్ల వ్యాధి గల కుటుంభం. మీరు ప్రతి రోజు మీ పళ్ళు శుభ్రం చేసుకోకపోతే మీరు అధిక ప్రమాదంలో పడే అవకాశం ఉంది. డాక్టర్ ఫిలిప్ గారు దీన్ని ఎలా పాటించాలో అనేదానిపై కొన్ని సూచనలను ఇచ్చారు.
చిగుల్ల వ్యాదికి గుండె వ్యాదికి మద్య సంభందం ఉంది. దంత సమస్యలు ఉన్నవారికి గుండెపోటు అనేది ఎక్కుగా ఉండే అవకాశం ఉంది. ఒక ఆరోగ్యకరమైన శరీరం ఆరోగ్యమైన నోటితో మొదలవుతుంది!
రెండవసారి చికిత్సపొందిన తరువాత, మార్కు డా.పిలిప్పుగారిని మీరు క్రైస్తవులా?, క్రైస్తవులు దేనిని నమ్ముతారు అని అడిగాడు. ఎందుకో తెలియదు గాని డా.పిలిప్పు గురించి ఎక్కువాగా తెలుసుకోవాలని తన మనసులో ఆలోచించాడు. క్రైస్తవునిగా మారాలంటే ఏం చెయ్యాలి? అని మార్క ప్రశ్నించాడు.
మీరు ఏమి చెయ్యాల్సిన పని లేదు అది దేవుడిచ్చిన వరమని డా.పిలిప్పు గారు వివరించాడు. నీవు చేయాల్సినదల్లా దేవుని కుమారుడైన యేసు క్రీస్తును నమ్మడమే, వేంటనే పాప క్షమాపణ, నిత్యజీవం అనే వరాలను నీవు పొందుకుంటావు. చాల సంవత్సరాల క్రితం దేవుడు ఈ విశ్వాన్ని, మానవులను సృష్టించాడు అని డా.పిలిప్పుగారు అతనితో చెప్పాడు. మానవులు దేవునికి అవిదేయులుగా ఉండి పాపము చేశారు, పాపము చేయడంవలన దేవుని సన్నిదిలో ఉండలేక చనిపోవాల్సి వచ్చింది.
దేవుడు మానవులను ఎంతగానో ప్రేమించాడు గనుక మానవులు అంతంకాకుండుటకు బదులుగా తన కుమారుడైన యేసు క్రీస్తును 2000 సం|| క్రితం భయంకరంగా చనిపోవడానికి ఈ లోకంలోనికి పంపించాడు. ఆయన యేసును మరణం నుండి లేపాడు అలాగే నీకు కూడ చేస్తాడు. "నేను ఒక మంచి మనిషిగా ఉండడానికి ప్రయత్నిస్తాను" అని మార్క్ అన్నారు. డా.పిలిప్పు గారు బైబిలు లోని రోమా పుస్తకములోని ఈ బాగాన్ని చూపించాడు. “ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు” ( రోమ 3:23 ). మరియు వారి అవివేకహృదయము అంధ కారమయమాయెను; తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు, పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా మార్చిరి. ఈ హేతువుచేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమాన పరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను. అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి, సేవించిరి. యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు, ఆమేన్. ( రోమ 3:22-24 )
ఇవి నమ్మడానికి మార్కుకి చాలా మంచిదిగా అనిపించింది. నేను చనిపోయిన తరువాత కూడా నిత్యజీవం ఉందనీ, నన్ను ఎంతగానో ప్రేమిస్తున్న యేసు ఉన్నాడని, ఆయన నా కోసం చనిపోవడానికైనా సిద్ధమని తన భార్యతో చెప్పాడు. తరువాత రోజు మార్కు తన భార్యకు పరిక్షలు చేయించడానికి తనతో పాటు తన భార్యను వెంటబెట్టుకొని డా. పిలిప్పు ఆఫీసు వద్దకు వెల్లారు.

నేను నా భార్య యేసు క్రీస్తును నమ్మి రక్షణ పొందాలనుకుంటున్నామని డాక్టర్ గారోతో చెప్పాడు. పాపాల గురించి పశ్చాత్తాప పడినవారు పరిశుదాత్మను పొందుకుంటారని, భయపడే సమయంలో పరిశుద్ధాత్ముడు వారిని బలపరుస్తాడు, శోదనలనుండి కాపాడతాడు అని డాక్టర్ గారు వారికి చెప్పాడు.
క్రైస్తవుల మొదటి పరిచారకుడైన పౌలు “దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మస్వభావము గలవారే గాని శరీర స్వభావము గలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయనవాడు కాడు.” (రోమా 8: 9)
డా.ఫిలిప్పు గారి ఇంటి వద్ద జరిగే కూడికలో దేవుని ఆరాధన, బైబిలు పటనము, ఒకరిని ఒకరు బలపరచుకొనుట జరుగుతాయి. ఆయొక్క కూడికలో పాలివారగుటకు మార్కను తన కుటుంభన్ని డా.ఫిలిప్పు గారు ఆహ్వానించాడు. చికిత్స తరువాత క్రమేన తన నోటి చెడురుచి తగ్గిపోయింది, తన నోరు దుర్వాసన రానందున తన పాప కూడా దగ్గరకు వస్తుంది. ఈ మంచి కార్యాన్ని బట్టి దేవునిని స్తుతించాడు.

మీకు ఈ సమస్యలేమన్నా కనిపించాయా? చిగుల్లలోనుంచి రక్తం రావడంగాని, ఎర్రగా అవడంగాని, వాయడంగాని, పల్లు ఊడిపోవడంగాని, సందులు ఏర్పడడంగాని, దుర్వాసనగాని, నోరు చెడు రుచిగాని, చన్నిల్లు లేదా వేడి నీల్లు త్రాగేటప్పుడు బాదకలగడం లాంటివి. ఇవన్నీ చిగుల్ల సమస్యకు సూచనలు.
నేను ఏంచెయ్యాలని బహుశా మీరు అడగవచ్చు ?
మొట్టమొదట చెయ్యాల్సిన పని దంతాలను మరియు చిగుల్లను పరిక్ష చేయించుకొనుట కొరకు దంత వైద్యుని సంప్రదించాలి. మీ దంతాలను నయంచేసే దంత డాక్టరుగారు మీ చిగులలోపలి బాగాన ఉన్న చిన్న చిన్న గాయాలను కూడా గుర్తించగలడు. చిగుల్ల వ్యాదిని గుర్తించడానికి ఇది మొదటి సూచన. చిగుల్లలో ఏమైనా అసాదారణ స్రావమేమైనా ఉందా, పల్లు ఊడే అవకాశం ఏమైనా ఉందా అనేది కూడా డాక్టర్ గారు గ్రహించగలడు. పల్లను క్రిముల నుండి రక్షంచడానికి వీలుగా ఉండే పరికరాని కూడా వీరు అమర్చగలరు పల్ల చుట్టూ ఉండే దవడ ఎముకలను కోల్పోయె అవకాశం ఉందో లేదో తెలియ జేసే ఎక్స-రేని కూడా దంత వైద్యులు తీయగలరు.
చిగుల్ల వ్యాది చికిత్సలో బాగంగా హాని కలిగించే టార్టర్ అనే క్రిమిని తొలగించడానికి చిగుల్లను బాగా పరిశుభ్రపరుస్తారు. దీని కోసం రండు నుంచి నాలుగు సార్లు కలవాల్సి ఉంటుంది, కొన్ని సార్లు డాక్టర్ గారు అవసరాన్నిబట్టి నిర్ణయిస్తారు. ఈ ప్రక్రియ హానికలిగించేలా ఉండదు.
ఈ ప్రక్రియ చిగుల్లలో అడుగు బాగాన ఉన్న చిన్న గాయాలను తగ్గించి, స్రావాన్ని బాదను తగ్గిస్తాయి. తరువాత ప్రతి 3-4 నెలలకొకసారి చిగుల్లను డాక్టర్ గారి చేత చూయించుకొని పల్లను శుబ్రం చేయించుకోవాలి.
అన్నిటికంటే ముఖ్యమైన విషయం ప్రతి రోజు మీ చిగుల్లను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. నోటిని శుబ్రపరచే మందు ద్వారా చిగుల్ల వ్యాదిని కలిగించే పల్ల సందుల్లో ఉండే క్రిములను వెల్లగొట్టవచ్చు. పల్లను శుబ్రపరచే పుల్లల కంటే మందే శ్రేయస్కరం.
చిగుల్ల వ్యాదిని సంపూర్ణంగా పోగొట్టలేము గాని నియంత్రించ వచ్చు. ఒక వేల పంటి క్రింద ఉన్న ఎముక నశించినట్లైతే మరలా దానిని తేలేము గాని ఇంకా ఎక్కువగా కోల్పోకుండా నియంత్రించ వచ్చు.
మార్కు వలె నీ హృదయము కూడా పాపముతో నిండి, అనేక విషయాలలో భయపడుతూ, పాపాలు చెయ్యాలనే ఆలోచనలు ఉండి ఉండ వచ్చు. కాబట్టి డా.పిలిప్సు గారి సూచన మేరకు ప్రభువైన యేసుక్రీస్తు వైపు చూడు.